
# తప్పు..?




వి.వి.న.మూర్తి

రోజులు ఒక్కలా గడుస్తాయా?

అది ప్రశ్న.

గడవవు.

ఇది జవాబు.

ఒక రోజు కుండపోతగా వాన కురుస్తుంది.

మరో రోజు కొండలు పగిలేలా ఎండ కాస్తుంది,

ఒక రోజు చలి—మరో రోజు ఉక్క.

ఇవి నిదర్శనాలు.

వెంకట్రావుకూ అదే ప్రశ్న. అతనికీ అదే జవాబు. ఆ నిదర్శనాలే అతనికీ ఆధారాలు.

చిన్నతనంలో వెంకట్రావు ఏడ్చేవాడు. ఏది కావాలన్నా ఏడుపే; అక్కర లేదన్నా ఏడుపే. ఎవరి సమస్యలలో వాళ్ళు తలమునకలుగా మునిగిపోయిన ఆ కుటుంబంలో బామ్మ ఒక్కర్తే అతనిని పట్టించుకొంది. అతని ఏడుపు విధానాన్ని, అందులోని హెచ్చు తగ్గులనీ, ఆరోహణా అవరోహణాల స్థాయుల్ని క్షుణ్ణంగా పరిశీలించింది. త్వరలోనే ఆ ఏడుపుకి ఒక పారిభాషిక పద సూచికను తయారు చేసుకొంది. దాంతో అతని ఏడుపుని చిటికెలో పరిష్కరించ గలిగేది. ఒక్కోమారు అతని ఏడుపు తగ్గకపోతే అతని అవసరాల లిస్టు చదివేసేది. తన అవసరం బామ్మ నోట వినబడగానే మరింత గొంతు పెంచేవాడు. వెంటనే బామ్మ అతని తరఫున పోరాడి ఆ అవసరాలు తీర్చేది.


ఇప్పుడా బామ్మ లేదు.

అప్పటి అవసరాలకూ, ఇప్పటి అవసరాలకూ వస్తువులలోగాని, పరిమాణంలోగాని సామ్యమే లేదు.

ఆ బామ్మ ఇప్పుడు ఉన్నా అలా పోట్లాడలేదు. ఆవిడ పోట్లాటకు ఇప్పుడా విలువ ఉండదు.

వెంకట్రావు కళ్ళు నీళ్ళతో నిండాయి.

పార్కులో జనం నీళ్ళ కళ్ళకి మసక మసకగా అనుతున్నారు. నీడకు చిక్కిన పిల్లలను కింద పడేసే




ఆ రాత్రి సినిమా కోసంలో వాళ్ళ ఊపుకలను పిండి చేసుకోవున్నట్లు కనిపిస్తోంది. పండత నలిగిన బట్టలు వేసుకుని రకరకాల వయసులవారు విటూ నసుస్తం తెరటూరి ఉన్నారు. వింటూ ఉన్న మనుషులుసహా సాహసవంతుల్లా కనిపిస్తున్నారు.

ముప్ఫయ్యేళ్ళ వయసులో తను విశ్రాంతం ఏడుస్తున్నారు.

వెంకట్రావు చేస్తున్న పనిలోని నిస్సారత మనిషిని తాగాని పిచ్చ కలిగింది. ఆ పిచ్చ నుంచి తప్పించుకోటానికి ప్రస్తుటూ, ఇటూ తిరుగుతుంది.

ఎవరో పిల్లాడు. గిరజాల జుట్టు. వైట్ టెరిలిన్ షర్ట్‌ను టక్ చేసి బెల్‌బాటమ్ ప్యాంటులోకి ఇన్‌షర్ట్ చేశాడు. రెడ్ కలర్ సాక్స్ గాలికి ఆ ప్యాంటు ఎగిరిపోతున్నప్పుడల్లా చిత్రంగా కనిపిస్తున్నాయి.

"ఇలా రారా అబ్బాయ్!"

వెంకట్రావు పిలుపు ఆ కుర్రవాడికి దెప్పుకోదగ్గ ఆనందం కలిగించినట్టు లేదు. అయినా వచ్చాడు.

"ఏం?"

పిల్లాడు సుడిగుండాల మనాలు కదుపుతూ ఉన్నాడు. ఈ విషయం చెప్పటానికే తను పిలిచాడే.

"నీ పేరేంటోయ్?"

అలా ఒక ప్రశ్న వేయగలిగిన సమయస్ఫూర్తికి వెంకట్రావు తెలుస్తూ గర్వపడ్డాడు.

"నీకెందుకు?" జారగుమంటూ కుర్రవాడి గొంతు.

అవును. ఏంటా కుర్రాడి పేరు? నీకెందుకో గడుసు పిండంలా ఉన్నాడే. చిక్కు ప్రశ్న తనే వేశాడు. తనకూ ఉన్నారు ఒక అరట్ల సెబాస్ ఎవరైనా— ఏదయినా అడగటం తప్పాయి, దెబ్బలు కొట్టడంవల్ల తండ్రి చెడ్డవాడని, అన్నం పెట్టడంవల్ల అమ్మ మంచిదని చెప్పేస్తారు.

"పూరికినేరా! పేరు చెప్పు!"

"ఊహూ! చెప్పను!"

ఏరోజూ లేదా! పేరు చెప్పవా! ఏడిస్ కూడా రాకపోయేవా తమ! ఏమయినా ఈ రోజుతో ఏం చెప్పించాల్సిందే!

"ఏమోయ్! నా నువ్వుని కదా! చెప్పరా!"

"కాదు."

"బంగారు కొండవి! బాజాల తండ్రివికదూ!"

". . . . . ."

"చెప్పరా బాబూ! డబ్బు లిస్తా పేరు చెబితే!"

కుర్రవాడి నోరు విడింది. కళ్ళు అద్దాలా మారాయి. "నాకు భయమేస్తూ౦ది!"

"ఎందుకూ?" తనని చూసిభయపడేవాళ్ళు తన కుటుంబంలోనే కాక బయట కూడా ఉన్నందుకు అదో విధమయిన సంతోషంగా ఉంది వెంకట్రావుకి.

"నువ్వెవరివి?"

వెర్రోడా? 'నే నెవరిని?' ఈ ప్రశ్నకి జవాబు కోసమే ఎందరో మతప్రవక్తలూ మహా వేదాంతులూ యత్నించారు.

"నేను వెంకట్రావుని!"

"ఏ వెంకట్రావువి?"

మళ్ళీ ఆశ్చర్యపోయాడు! బామ్మ పోయి, నాన్న పోయి, అమ్మపోయి, పెళ్ళయిపోయి, నలుగురి బిడ్డల తండ్రయిపోయి, మిగిలిపోయిన వెంకట్రావు! ఛార్జి షీట్లు గాని లీవులు లేని సంసారానికి మేనేజర్ కమ్ అటెండర్ వెంకట్రావు! ఎదుక్కొస్తున్న పిల్లలతో, ఎదిగిపోతున్న ధరలతో సమంగాఎదగలేని ఆదాయంతో సంసారాన్ని ఈడవటంలో కొట్టుమిట్టాడి కూలబడిన వెంకట్రావు వోర్నాయనా! దేశానికి నువ్వు చేసిన సేవకు సంతోషం! ప్రభుత్వపు అనవసర ఖర్చులో నీ సేవలుస్వీకరించటం ఒకటి! కనుక నువ్వూ నీ డిపార్టుమెంటుతోబాటు తప్పుకో!" అని ఒక కాగితం ముక్క చేతిలో పారేయగా రోడ్డు పట్టిన రిట్రెంచ్‌డ్ వెంకట్రావు! నిరుద్యోగం నుంచి నిరుద్యోగానికి డిమోట్ చేయబడినవెంకట్రావు! ఇంటివాళ్ళనితప్పించుకోటానికి రోడ్డుపట్టి, నడక బాధ తప్పించుకోటానికి పార్కు పట్టి, ఒంటరితనాన్ని తప్పించుకోటానికి నిన్ను ప్రశ్నించబట్టి పూలవబోతున్న వెంకట్రావు! నే వెంకట్రావునని నీతో చెప్పుకోవాలిరా కొండా!

"నీ కే వెంకట్రావు తెలుసోయ్!"

కుర్రాడికి 'రెండు' వెంకట్రావులు తెలుసు. ఒకడు— కారు డ్రైవరు వెంకట్రావు! రెండవ వెంకట్రావు తమ మేడపక్కన గుడిసెలో బోడిగుండుతో ఉంటాడు! ఇద్దరూ మంచివాళ్ళే! రెండో వెంకట్రావు ఇంకా మంచాడు! వాడుతన రెండు చేతులూ పట్టుకొని గాలిలో తిప్పాడు! గోళీలు ఆడటం నేర్పాడు. వాడు తినే పొంగడాలు బలే ఉంటాయి! ఒక మారు 'డాడీ కారు డ్రైవరు చేత వాడిని తన్నించాను బలే ఏడు పెచ్చిం దా వేళ!

ఈ అబ్బి వెంకట్రావు ఎలా అవుతాడు!

"నువ్వు వెంకట్రావువి కాదు!"

నేను వెంకట్రావునే కాదని ఎంత సులువుగా నిర్ణ యించేశావురా బాబీ! ఈ ఏడుపు మొహం ఈడుపు గాళ్ళా గాడు వెంకట్రావేరా!

"నేను వెంకట్రావునే!"

"కాదు!"

"నేను వెంకట్రావునే అన్చెపుతున్నానా!"

"కాదంటున్నానా!"

"కాకపోతే కాకపోయావ్లే! నీ పేరు చెప్పు!"

"చెప్పను!"

"చెప్పవావా? చెప్పవా!"

"చె...ప్ప...ను!"

"చెప్పవూ! పీక పిసేస్తాను! చెప్పు!"

ఇక్కడి దాకా సాగదీయబడిన కథ ఇక్కడ నుంచి కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లా నడిచింది. కుర్రాడు కూత అందుకున్నాడు. దూరంగా ఉన్న కారు డ్రైవర్ వెంకట్రావు పరుగెత్తుకు వచ్చాడు జనం మూగారు .విశ్వాసపాత్రుడై నలతగాని కళ్ళలో నెత్తురు పొంగుతోంది. అయ్యగారిచ్చిన బూట్లు అతనిపాదాలు చుట్టుకుని ఉంది. దట్టమయిన మీసాలు బుగ్గల మీద గర్వంగా వూగుతున్నాయి. ఇంత సరంజామా తోటే అతను పదిమందిని చిత్తు చేసేసేలా ఉన్నాడు వస్తూనే చిన్న దొరగారి దుఃఖ కీలకం గూర్చిఆరా తీశాడు.

"వీడు కొట్టాడు!"

"అబ్బబ్బే! అదేం లేదండి! పేరు అడిగా నంతే మనిషి వాలకం ... కంగారూ చూస్తుంటే పోగయిన జనానికి అనుమానం హెచ్చింది. పిల్లలతో మాట్లాడి మాయజేసి ఎత్తుకు పోయి డబ్బులు గుంజే బొంబాయి దొంగల కథలు వాళ్ళలో మెది లాయి. చిన్న బాబుగారి కూత కట్టుబడేదాకా కారు డ్రైవరు వెంకట్రావు చెడుగుడు ఆడేశాడు.

"జాగ్రత్త" అంటూ చివరి హెచ్చరిక చేసి చిన్న బాబుగార్ని ఎత్తుకుని కదిలాడు సింహం లాంటి వెంకట్రావు.

"వీడెవర్రా?" అన్న ప్రశ్నకు అతను చిన్నబాబు గారికి ఇచ్చిన సమాధానం వెంకట్రావుకి అన్నిటి కన్న పెద్ద దెబ్బలా ఉంది.

"పిచ్చి సిధవ."

కనీసం దొంగ వెధవలాకూడా కనిపించ లేదన్న మాట.

వెంకట్రావు లేచాడు. ఒళ్ళు తూలుతూంది. కళ్ళు తిరుగుతున్నాయి. కడుపులో ఏదయినా పడి రోజున్న రయింది. ఇల్లు విడిచి పెట్టి భగవంతు డిచ్చిన కాళ్ళతో ప్రభుత్వం వేసిన రోడ్ల మీద రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛతో తిరుగుతున్నాడు.

దేవలో ఎందరో పరిచయస్థులు కనిపించారు. సన్నిహితులు పలకరించారు. ఎవరికీ తన అవసరం ఇదీ అని చెప్పలేక పోయాడు. కడుపు నిండా తిని కాలక్షేపం కోసం తిరుగుతున్నట్టే ప్రవర్తించాడు. జీవితమంతా ప్రయత్నించి తన కేం కావాలో తెల్సుకో లేక పోయాడు. అది ఎలా సంపాదించుకోవాలో తెల్సలేక పోయాడు.

వస్తున్న కార్లు తన మీది నుంచి పోకుండా బుద్ధిగా తప్పుకుని పోతున్నందుకు అతని దుఃఖం ఇనుమడిస్తూంది.

వెంకట్రావు ఆ వీధి మలుపులో కరెంటు స్తంభం నీడలో నిలబడ్డాడు.

ఇంటి యజమానికి ఒక సుగుణం ఉంది. ప్రతివార బ్రహ్మాండులు దిగి పప్పుచా ఆరింటికి భోజనం చేసి, ఏడయ్యేసరికి పక్క ఎక్కేస్తాడు. పూర్వం ఆరు గంటలకే గుర్రు కొడితే, ఆ బాధ పడలేక మొదటి పెళ్ళాం లేచిపోయిందిట. రెండో పెళ్ళి చేసుకున్నాక ఒక గంట మెలకువగా ఉండటం నేర్చుకున్నాడట. అలాంటి యజమాని లభించినందుకు సంతోషమూ, ఆ మొదటి పెళ్ళాం లేచిపోయి, ఒక గంట హెచ్చుగా మేలుకునేట్టు చేసినందుకు విచారమూ వెంకట్రావుకి అప్పుడప్పుడూ కలుగుతుంటాయి. గత ఆరునెలలుగా అతను ఏడు దాటితే కాని ఇంట్లో అడుగు పెట్టడం లేదు.

ఇద్దరు, ముగ్గుర్ని టైమ్ అడిగి, ఆ పైన ఇంట్లోంచి బయటికి పోతున్న మాస్టారికి అడ్డుపడి అనుమాన నివృత్తి చేసుకున్నాక ముందుకి కదిలాడు.

ఆ ఇంట్లో పది వాటాలున్నాయి. అన్నింటికీ వంటిళ్ళు వేరేగా ఉన్నాయి. పడకింటికీ, వంటింటికీ ఒక అర ఫర్లాంగు దూరం ఉంటుంది. ఈ ఏర్పాటు కూడా తనకు కలిసే వచ్చిందనుకుంటాడు వెంకట్రావు. భార్య సణుగుడు వినిపించదు.

గదిలో చీకటిగా ఉంది. కాళ్ళకు తగులుతున్న రెండు, మూడు శరీరాలను తప్పించుకుని అగ్గిపెట్టె కోసం అన్వేషణ సాగించాడు. లైటు వెలిగించి మంచం మీద అడ్డంగా పడుకున్నాడు. నేల మీద దొర్లుతున్న పిల్లల మీదు చూపులు సాగనీయలేదు. కిరసనాయిలు దీపపు ఎర్రటి కాంతిలో ఆ గదిలో కనిపిస్తున్న ఏ వస్తువు మీదకూ అతని దృష్టి సాగటం లేదు. ఈ రోజుకూడా వస్తే వన్న పచ్చి నిజం నమ్మటానికే భయంగా ఉంది.

"నాన్నగారూ!" పెద్ద గొంతుతో ఉత్సాహంగా దూసుకు వచ్చాడు పెద్ద కొడుకు రాము.

అలా అరిచినందుకు మరొకప్పుడయితే వాడొకు తన్నిచ్చే వాడే. ఆ ఓపికకూడా లేక కళ్ళు మూసుకుని ఊరుకున్నాడు. రాము భయం భయంగా అక్కడే తచ్చాడుతున్నాడు. అతని ఉత్సాహం ఆగటం లేదు. తండ్రితో ఎలాగయినా మాట్లాడి తీరాలన్న కోరిక చల్లారటం లేదు. ఆ రోజు అతనికి మామూలు రోజు కాదు మరి.

నెమ్మదిగా కళ్ళు విప్పాడు వెంకట్రావు.

వాడంటే కోపం లేదు తనకి. కానీ వాడికి తనంటే భయం. అందుకు తనే కారణం. సరిగ్గా చేరదీయడు. మాట్లాడితే పిల్లలు ఏ కోరికలు కోరతారోనని భయం. బొమ్మే బలిపించే పిల్లలకీ, తనకీ మధ్య ఎడం ఉండనివ్వేది కాదేమో!

"ఏరా?"

"మరేం. మరేం. . . నేనే . . . నేనూ. . ."

"ఊఁ చెప్పేమో. . ."

"రెండ్రూపాయలు తెచ్చాను."

చటుక్కున లేచి కూర్చున్నాడు వెంకట్రావు.

"ఎక్కడివి. . .?"

"ఆయన ఇచ్చాడు."

"ఎవరూ?"

"శంకరం—శంకరంగారు."

"ఏ శంకరం?"

కొంచెం ఆగి—"తెలీదు." అన్నాడు.

"ఎందుకిచ్చాడూ?"

రెండ్రూపాయలు ఇచ్చేపాటి శంకరం ఎవడూ బంధువుల్లో ఉన్నట్టు లేదు.

"ఫరవాలేదు! చెప్పు!"

"మరేం. . .! నా పేరు చెప్పమన్నాడు!"

"చెప్పమంటే . . .?"

"చెప్పలేదు! చూస్తూ నించున్నాను. ఎత్తుకున్నాడు! ముద్దెట్టుకున్నాడు!"

కొడుకుని పరిశీలించాడు! ఉంగరాలు తిరిగిన జుట్టు. చక్రాల్లాంటి కళ్ళు! బూరి బుగ్గలు పుష్టిగా లేకపోయినా బాగానే ఉన్నట్టున్నాడు! వెంకట్రావు మొహం అదోలా వెలిగింది. రామూ ఉత్సాహంగా చూశాడు.

"మళ్ళీ మళ్ళీ అడిగాడు! డబ్బులిస్తే చెప్తానన్నాను. ఎందుకన్నాడు. . ."

"ఏంటన్నావు?" ఆత్రతగా అడిగాడు.

"ఆకలేస్తూం దన్నాను.." కొడుకు ఉత్సాహంగ అన్నాడు.




భగ్గుమంది వెంకట్రావులో కోపం.

"పొద్దుట్నించి అన్నం తినలేదన్నాను!"

"వండలేదన్నావా? పెట్ట లేదన్నావా?"

"వండేలేదన్నాను! రెండ్రూపాయ లిచ్చాడు పేరు. . .చెప్పా. . !"

అంతే!

కోపంతో వూగిపోతూ రెండు చంకల కిందా చేతులు వేసి, అమాంతంగా గాల్లోకి లేపి, గోడ మీదకు విసిరి కొట్టబోయాడు.

ఫౌంటైన్‌లా వచ్చి ముఖం మీద పడుతున్న ఉచ్చలో చొక్కా తడిసి పోతుండగా కళ్ళు ఎత్తి కొడుకు మొహంలోకి చూశాడు వెంకట్రావు.

భయంతో కంకటిల్లిపోయిన రామూ తండ్రి చూపు పడగానే "అమ్మోయ్!" అంటూ అరుస్తూ బావురుమన్నాడు.

వాడు తప్పు చేశాడా?

తన ఆకలి గూర్చి చెప్పటం నేరమా? ?

తనకు కావలసినది తెచ్చుకోవటం నీచమా! ! !!

అది తప్పే! నేరమే! ! నీచమే! ! !

కానీ. . .ఆ తప్పే, ఆ నేరమే, ఆ నీచమే తనకు ఈ రోజు కడుపు నింపబోతున్నది!

నిస్త్రాణతో కొడుకుని నేల మీదకు దించాడు వెంకట్రావు.

తన అనుభవానికీ, కొడుకు అనుభవానికీ బేరీజు వేస్తూంది అతని మస్తిష్కం.

డబ్బులిస్తానన్నా పేరు చెప్పలేదా కుర్రవాడు!

డబ్బులిస్తే పేరు చెపుతానన్నాడు తన కొడుకు!

వా రిద్దరి మధ్య నున్న తేడాకు కారణం?

వాళ్ళ ఆర్థిక స్థాయా?

పెంపకం విధానమా?

మానసిక వ్యత్యాసమా?

ఆ కుర్రవాడిలా తన కొడుకు ప్రవర్తించనందుకు తను ఇంతగా ఉద్రేకపడటం ఆత్మవంచనా? ఆత్మ గౌరవమా?

ఎప్పుడూ ఎదురు తిరిగి ప్రశ్నించే మస్తిష్కాన్ని చాలా మంది చాలా సార్లు చంపుకుంటున్నట్టు ఆ రోజు వెంకట్రావు చంపుకోలేక పోయాడు.

చాలాసేపు ఆలోచిస్తూ అలాగే ఉండిపోయాడు.

బొమ్మ తనకు ఆసరాగా ఉండేది. ఇంటి యజమాని నిద్ర అలవాటు తనకు ఉపయోగిస్తూంది! వంటిల్లు దూరంగా ఉండడంవల్ల తనకు శాంతిగా ఉంది! ఎంత పరిచయస్థులయినా సన్నిహితులయినా తను నోరు తెరిచి సాయం చేయమనటం లేదు—ఇలా తృప్తి పడుతున్నాడు తను.

ఎవరో వస్తారు! ఏదో చేస్తారు! మంత్రం వేసినట్టుగా ఏదో జరుగుతుంది. ఇలా ఆశ పడుతున్నాడు తను.

అలాంటి తృప్తి, ఆశ సరైనవి కాదన్న చింతన అతనిలో మొదలయి కొన్ని నమ్మకాలు సడలాయి.

రోజులు ఒక్కలా గడుస్తాయా?

గడుస్తాయి.

ఎన్నాళ్ళు?

ఎవరినో నమ్ముకుని, దేనినో నమ్ముకుని చేయవలసిన దానిని గూర్చి ఆలోచించనన్నాళ్ళు!!! ★